# డీఎస్సీ - 2001

## ఎస్‌జీటీ ప్రీవియస్ పేపర్

## PART – A (Mathematics Methodology)

**1.** బోధనలో నియమం నుంచి ఉదాహరణకు వెళ్లే పద్ధతిని ఏమని పిలుస్తారు?

1) ఆగమన - నిగమన పద్ధతి
2) నిగమన పద్ధతి
3) అన్వేషణ పద్ధతి
4) ఆగమన పద్ధతి

**2.** గణిత అభ్యసనంలో విద్యార్థుల వేగాన్ని అభివృద్ధి చేయడానికి ఉపకరించే ప్రక్రియ-

1) సూత్రాలు ప్రయోగించడం
2) అంచనా వేయడం
3) స్పష్టత కలిగి ఉండటం
4) సరిచూడటం

**3.** డాల్టన్ పద్ధతిలో విద్యార్థుల వర్గీకరణ దేని ఆధారంగా చేస్తారు?

1) విద్యార్థుల ప్రజ్ఞ
2) విద్యార్థుల వయసు
3) విద్యార్థుల ఆర్థిక పరిస్థితి
4) ప్రవేశ పరీక్షలో విద్యార్థుల మార్కులు

**4.** కరికులమ్ రూపొందించడంలో శీర్షిక పద్ధతిలోని ఒక దోషం

1) శీర్షికలోని భాగం అతి పెద్దదిగా చేయడం.
2) అనవసర, స్థాయికి మించిన విషయాలు చేర్చడం.
3) చదివిన అంశాలే మళ్లీ మళ్లీ చదివేలా చేయడం.
4) ఒకే శీర్షికను విభాగాలుగా చేయడం.

**5.** విద్యార్థి ప్రతి ఉపకరణాన్ని వీలైనన్ని విధానాలుగా ఉపయోగిస్తాడు. ఇది ఈ లక్ష్యానికి సంబంధించిన స్పష్టీకరణ

1) అవగాహన
2) జ్ఞానం
3) వినియోగం
4) నైపుణ్యం

**6.** నిత్య జీవితంలో గణిత వినియోగం ఈ బోధనా ఉద్దేశంగా భావించబడుతుంది

1) ప్రయోజనోద్దేశం
2) క్రమశిక్షణోద్దేశం
3) సన్నాహోద్దేశం
4) సాంస్కృతికోద్దేశం

**7.** విద్యార్థి క్రమంగా ప్రతి సంవత్సరం పొందిన వాస్తవిక ప్రగతి సమాచారాన్ని సూచించే లేఖోపకరణం

1) పాఠశాల మార్కుల రిజిస్టర్
2) ప్రగతిపత్రం
3) విద్యార్థుల హాజరు రిజిస్టర్
4) క్యుములేటివ్ రికార్డు

**8.** $a : b = 3 : 4, b : c = 5 : 6$ అయితే $a : c = ?$ అనే ప్రశ్నను సాధించడం ద్వారా విద్యార్థిలో ఈ సామర్థ్యం పెంపొందుతుంది.

1) సంబంధాలను ఏర్పరచడం
2) విధానం జ్ఞప్తికి తెచ్చుకోవడం
3) ధర్మాలను గుర్తించడం
4) సంబంధాల చిత్రీకరణ

**9.** గణితంలో ప్రయోగశాల పద్ధతి ప్రకారం బోధన చేయాలంటే ఉపాధ్యాయుడు ప్రధానంగా గుర్తించాల్సింది-

1) ప్రధానోపాధ్యాయుడి అనుమతి
2) విద్యార్థుల అభిరుచి
3) విద్యార్థుల తల్లిదండ్రుల సమ్మతి
4) ఉపకరణాల లభ్యత

**10.** ఒక్కో పెన్సిల్ ఖరీదు 3 రూపాయల చొప్పున 15 పెన్సిళ్ల వెల ఎంత? అనే సమస్య సాధనలో అనుసరించాల్సిన బోధనా పద్ధతి-

1) సంశ్లేషణ - విశ్లేషణ పద్ధతి
2) సంశ్లేషణ పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి
4) విశ్లేషణ పద్ధతి

**11.** బారువడ్డీ $I = \frac{PTR}{100}$ అనే సూత్రం నుంచి $T = \frac{100\,I}{PR}$ అనే సూత్రాన్ని విద్యార్థులతో సూత్ర నిర్మాణం చేయించడానికి అనుసరించాల్సిన బోధనా పద్ధతి-

1) ఆగమన - నిగమన పద్ధతి
2) ఆగమన పద్ధతి
3) ఉపన్యాస పద్ధతి
4) నిగమన పద్ధతి

**12.** పాఠ్యపథకంలో పునర్విమర్శ సోపాన ప్రధాన లక్ష్యం-

1) ఉపాధ్యాయుడు తాను నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించాడా లేదా అనేది తెలుసుకోవడం.

2) విద్యార్థికి పాఠం అవగాహన అయిందా లేదా తెలుసుకోవడం

3) బోధన అభ్యసన కృత్యాలు ఎంతవరకు సమంజసంగా ఉన్నాయో తెలుసుకోవడం

4) విద్యార్థి తాను సంపాదించిన జ్ఞానాన్ని నిజజీవితంలో వినియోగిస్తాడో లేదో తెలుసుకోవడం.

## PART - B (General Science)

**13.** జీర్ణవ్యవస్థలోని కోలాన్ ఆఖరి భాగం -

1) పురీషనాళం 2) పెద్దపేగు రెండోభాగం 3) ఉండూకం 4) పాయువు

**14.** ఒక వస్తువులోని బిందువులు లేదా భాగాలు సరళరేఖలో కాకుండా వృత్తాకారంగా తిరుగుతూ ఉంటే ఆ వస్తువు చలనం-

1) అస్థానాంతర చలనం 2) స్థానాంతర చలనం 3) వృత్తాకార చలనం 4) భ్రమణ చలనం

**15.** పట్టుపురుగు ప్యూపా ఈ పదార్థాన్ని స్రవిస్తుంది.

1) బోల్ 2) సిరియా 3) సిరిసిన్ 4) ఆస్ట్రియా

**16.** ఆర్.సి.సి. పూర్తి పేరేంటి?

1) రీయిన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్ 2) రియాన్ కాంక్రీట్ సిమెంట్

3) రీయిన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ సిమెంట్ 4) రియాన్ సిమెంట్ కాంక్రీట్

**17.** గాలి పంపులోని ముషలకాన్ని వెనక్కు లాగేసరికి బేరల్‌లోని ఘనపరిమాణం పెరుగుతుంది. అందులోని గాలిపీడనం-

1) తగ్గుతుంది 2) మార్పు చెందదు

3) ఉష్ణోగ్రతపై ఆధారపడుతుంది 4) పెరుగుతుంది

**18.** ఒక కాంతి సంవత్సరం (కి.మీ. లలో) =

1) $3 \times 10^4 \times 60 \times 60 \times 24 \times 365.25$ 2) $3 \times 10^2 \times 60 \times 60 \times 24 \times 365.25$

3) $3 \times 10^5 \times 60 \times 60 \times 24 \times 365.25$ 4) $3 \times 10^3 \times 60 \times 60 \times 24 \times 365.25$

**19.** మొక్కలపై నేరుగా ద్రవ రసాయన పదార్థాన్ని చిమ్మే యంత్రం-

1) స్ప్రేయర్ 2) డస్టర్ 3) స్పిన్నర్ 4) రోలర్

**20.** నీటిపై తేలుతూ ఉండే మొక్కలకు ఉదాహరణ-

1) యుట్రిక్యులేరియా 2) హైడ్రిల్లా 3) అంతర తామర 4) వాలిస్‌నేరియా

**21.** బాష్పీభవనాన్ని ప్రభావితం చేసే అంశాలు-

1) గాలి, ఉపరితలం, పరిసరాల పీడనం 2) వేడి, తడి, గాలి, ఉపరితలం, పరిసరాల పీడనం

3) ఉపరితలం, పరిసరాల పీడనం 4) తడి, గాలి, ఉపరితలం, పరిసరాల పీడనం

**22.** గాలిలో నీటి ఆవిరి శాతం-

1) 1.6 2) 1.2 3) 1.8 4) 1.4

**23.** మానవుడి చేతులు, కాళ్లలోని మొత్తం ఎముకల సంఖ్య?

1) 140 2) 120 3) 150 4) 130

**24.** మోచేతిలో ఉండే కీలు-

1) బొంగరపు కీలు 2) బంతిగిన్నె కీలు 3) జారెడు కీలు 4) మడతబందు కీలు

**25.** కిందివాటిలో అంతర ఫలదీకరణ వేటిలో జరుగుతుంది?

1) ఉభయచర జీవులు 2) పక్షులు 3) చేపలు 4) పైవన్నీ

**26.** మాస్ మొక్క ఏ వర్గానికి చెందింది?

1) బ్రయోఫైటా 2) థాలోఫైటా 3) ఫంజి 4) టెరిడోఫైటా

**27.** చర్మంలో ఉండే ప్రొటీన్

1) ఫైబ్రిన్ 2) మెలనిన్ 3) సిరిసిన్ 4) కెరాటిన్

**28.** మానవుడిలో రక్తం వ్యర్థ పదార్థాలను ఎక్కడికి చేరుస్తుంది?

1) మూత్రపిండాలు 2) గుండె 3) కాలేయం 4) ఊపిరితిత్తులు

**29.** మొక్కలు శబ్ద కాలుష్యాన్ని .....

1) కొన్ని మొక్కలు మాత్రమే నివారిస్తాయి.
2) నివారిస్తాయి.
3) చాలా మొక్కలు నివారించవు.
4) నివారించవు.

**30.** 1 వాట్ (Watt) దీనికి సమానం.

1) 7000 ల్యూమెన్స్ 2) 70 లుమెన్స్ 3) 70000 లుమెన్స్ 4) 700 లుమెన్స్

**31.** ఏ ఆమ్లానికి వాసన ఉండదు?

1) నైట్రిక్ ఆమ్లం 2) హైడ్రోక్లోరిక్ ఆమ్లం 3) ఎసిటిక్ ఆమ్లం 4) సల్ఫ్యూరిక్ ఆమ్లం

**32.** $KI + Pb(NO_3)_2 \rightarrow PbI_2 +$ ..... సమీకరణంలో లోపించింది.

1) $KNO_4$ 2) $KNO_2$ 3) $KNO_5$ 4) $KNO_3$

**33.** నీటి శాశ్వత కాఠిన్యతకు కారణం-

1) Ca, *Cl*ల సల్ఫేట్‌లు, క్లోరైడ్‌లు
2) Ca, Mgల సల్ఫేట్‌లు, క్లోరైడ్‌లు
3) Ca, Mnల సల్ఫేట్‌లు, క్లోరైడ్‌లు
4) *Cl*, Mgల సల్ఫేట్‌లు, క్లోరైడ్‌లు

**34.** రసాయన శాస్త్రంలో 'రసవాద' సిద్ధాంతాన్ని ఎవరు ప్రతిపాదించారు?

1) శుశ్రుత 2) ధన్వంతరి 3) నాగార్జున 4) ఆర్యభట్ట

**35.** గాలిదిళ్లు (అంటుమెత్తలు) ఏ జీవిలో ఉంటాయి?

1) కోడి 2) బల్లి 3) ఎలుక 4) పావురం

**36.** కోన్లు ఏ మొక్కల్లో ఉంటాయి?

1) క్రిప్టోగమ్స్ 2) ఆవృతబీజాలు 3) బ్రయోఫైటా 4) వివృతబీజాలు

## PART - C (GENERAL KNOWLEDGE)

**37.** అభినవ్ బింద్రా ఏ క్రీడలో ప్రపంచ రికార్డు సృష్టించారు?

1) గోల్ఫ్ 2) ఆర్చరీ 3) రైఫిల్ షూటింగ్ 4) డిస్కస్ త్రో

**38.** బుకర్ ప్రైజ్ ఏ దేశానికి సంబంధించింది?

1) స్వీడన్
2) యునైటెడ్ కింగ్‌డమ్
3) ఫ్రాన్స్
4) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

**39.** నోబెల్ బహుమతిని అందుకున్న భారతీయుల్లో ఆరో వ్యక్తి-

1) మదర్ థెరిసా 2) చంద్రశేఖర్ 3) హర్‌గోవింద్ ఖురానా 4) అమర్త్యసేన్

**40.** 'చెపాక్ గ్రౌండ్' ఏ నగరంలో ఉంది?

1) చెన్నై 2) బెంగళూరు 3) ముంబయి 4) ఢిల్లీ

**41.** 1998లో ఆసియా క్రీడలు ఏ నగరంలో జరిగాయి?

1) బీజింగ్ 2) బ్యాంకాక్ 3) సియోల్ 4) హిరోషిమా

**42.** జనాభాపరంగా ప్రపంచంలో ముస్లింల స్థానం-

1) 3 2) 1 3) 4 4) 2

**43.** గౌతమబుద్ధుడు పుట్టిన దేశం -

1) నేపాల్ 2) భారత్ 3) తైవాన్ 4) భూటాన్

**44.** 'దేశబంధు' బిరుదాంకితులు

1) సి.రాజగోపాలాచారి 2) బాలగంగాధర్ తిలక్ 3) సి.ఆర్.దాస్ 4) అన్నాదురై

**45.** కిందివాటిలో కులదీప్ నయ్యర్ రచించిన పుస్తకం

1) పింజార్ 2) కొరాకాగజ్ 3) ది జడ్జ్‌మెంట్ 4) మిడ్‌నైట్ చిల్డ్రన్

**46.** కిందివాటిలో అతి పురాతన భాష-

1) తమిళం 2) తెలుగు 3) మలయాళం 4) కన్నడ

**47.** నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (NATO) ప్రధాన కార్యాలయం-

1) వాషింగ్టన్ 2) బెల్‌గ్రేడ్ 3) వియన్నా 4) బ్రసెల్స్

**48.** డెన్‌మార్క్ వాస్తవ్యులను ఏమని పిలుస్తారు?

1) ఫిన్ 2) డేన్ 3) మూర్ 4) డచ్

**49.** భారతదేశం ఏ ప్రాంతీయ సమూహానికి చెందింది?

1) పడమర ఆసియా 2) దక్షిణ ఆసియా 3) ఆగ్నేయ ఆసియా 4) తూర్పు ఆసియా

**50.** లాస్ ఏంజిల్స్ నగరం ఏ పరిశ్రమకు ప్రసిద్ధి చెందింది?

1) మాంసం 2) చక్కెర 3) బంగారం 4) సినిమా

**51.** ఇథియోపియాను గతంలో ఏమని పిలిచేవారు?

1) న్యాసాలాండ్ 2) బటావియా 3) అబిసీనియా 4) దహోమి

**52.** 'బాన్' పట్టణం ఏ నదీతీరాన ఉంది?

1) రైన్ 2) డాన్యూబ్ 3) ఆవన్ 4) స్ప్రీ

**53.** భారతదేశంలో వార్తా ఏజెన్సీల సంఖ్య-

1) 6 2) 4 3) 7 4) 5

**54.** కిందివాటిలో ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే క్షిపణి (surface to surface missile) కానిది -

1) ఆకాశ్ 2) అగ్ని 3) పృథ్వి 4) త్రిశూల్

**55.** 2000 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న కిమ్-డే-జంగ్ (Kim Dae Jung) ఏ దేశ రాష్ట్రపతి?

1) జపాన్ 2) తైవాన్ 3) దక్షిణ కొరియా 4) చైనా

**56.** ఇటర్నల్ సిటీ (Eternal City)గా ఏ నగరాన్ని పిలుస్తారు?

1) న్యూయార్క్ 2) రోమ్ 3) వెనిస్ 4) ప్యారిస్

**57.** భారతదేశంలోని ఎత్తయిన పర్వత ప్రాంతం (Hill Station) ఏ రాష్ట్రంలో ఉంది?

1) ఉత్తర ప్రదేశ్ 2) హిమాచల్ ప్రదేశ్ 3) జమ్ముకాశ్మీర్ 4) పశ్చిమ బెంగాల్

**58.** 'కోలాటం' ఏ రాష్ట్రానికి చెందిన జానపద నృత్యం?

1) కేరళ 2) తమిళనాడు 3) కర్ణాటక 4) ఆంధ్రప్రదేశ్

**59.** చత్తీస్‌గఢ్ రాష్ట్రం ఎప్పుడు అవతరించింది?

1) నవంబరు, 2000 2) సెప్టెంబరు, 2000 3) డిసెంబరు, 2000 4) అక్టోబరు, 2000

**60.** భారతదేశంలో ఏ భాషా దినపత్రిక అత్యధికంగా అమ్ముడవుతుంది?

1) హిందీ 2) తెలుగు 3) ఇంగ్లిష్ 4) మలయాళం

**61.** బ్రిటిష్ ఇండియా మొదటి వైశ్రాయ్-

1) లార్డ్ కర్జన్ 2) లార్డ్ ఎల్గిన్ 3) లార్డ్ కానింగ్ 4) లార్డ్ రిప్పన్

62. ఆలివ్ కొమ్మ దీనికి చిహ్నం

1) శాంతి 2) ఐకమత్యం 3) సమృద్ధి 4) న్యాయం

63. మనదేశంలో మొదటి మహిళా ముఖ్యమంత్రి సుచేత కృపలానీ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు?

1) ఒరిస్సా 2) ఉత్తర ప్రదేశ్ 3) అస్సాం 4) తమిళనాడు

64. ఐసీఐసీఐ (ICICI)ను విస్తరించండి.

1) ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

2) ఇండియన్ క్రెడిట్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్

3) ఇండస్ట్రియల్ కార్పొరేషన్ అండ్ ఇండస్ట్రియల్ క్రెడిట్ ఆఫ్ ఇండియా

4) ఇంటర్నేషనల్ క్రెడిట్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

65. బ్రిటన్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ-

1) డెమోక్రటిక్ పార్టీ 2) కన్సర్వేటివ్ పార్టీ 3) లేబర్ పార్టీ 4) పీపుల్స్ పార్టీ

66. 2001 ఫ్రెంచి ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ విజేతలు-

1) గుస్తాలో కుయెర్టెన్, అలెక్స్ కొరెట్జా 2) పీటర్ పాటా, పావల్ విజ్‌నగర్

3) పీటర్ పాటా, గుస్తాలో క్యుయెర్టెన్ 4) మహేశ్ భూపతి, లియాండర్ పేస్

67. 15వ విడత జన్మభూమిలో దేనికి ప్రాముఖ్యం ఇచ్చారు?

1) ఆరోగ్యం - వైద్యం 2) మహిళా - శిశుసంక్షేమం

3) జలసంరక్షణ 4) నీరు - మీరు

68. భారతదేశ మొదటి నౌకాదళాధిపతి-

1) ఎస్.ఎస్. నందా 2) ఎ.కె. ఛటర్జీ 3) బి.ఎస్. సోమన్ 4) టి.డి. కటారీ

## PART - D (GENERAL SCIENCE METHODOLOGY)

69. పాఠ్యప్రణాళిక నిర్మాణ సూత్రాలు-

1) సంరక్షణ సూత్రం, సమాజ కేంద్రీకృత సూత్రం 2) సమైక్యతాసూత్రం, శిశు కేంద్రీకృత సూత్రం

3) పైవన్నీ 4) సృజనాత్మకత సూత్రం, కృత్యాధార సూత్రం

70. కొఠారి కమిషన్ సూచించిన ప్రాథమిక దశలోని లక్ష్యాలు, బోధన అంశాల్లో ఇదొకటి-

1) పరిశీలనాత్మక దృష్టిని పెంపొందించడం

2) జ్ఞానసముపార్జనతోపాటు తార్కికంగా ఆలోచించడం

3) నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచడం

4) విస్తృత పఠనానికి దోహదం చేయడం

71. కిందివాటిలో ఒకటి మానసిక చలనాత్మక రంగంలోని లక్ష్యం-

1) పరిసరాల్లో ఉన్నవాటిపై ఆసక్తిని ప్రదర్శించడం

2) శాస్త్రసంబంధమైన భావనలు గుర్తించడం

3) పటాలు గీయడంలో నైపుణ్యం

4) శాస్త్రజ్ఞానాన్ని వినియోగించడం

72. 'మన ప్రకృతి సంపదనూ, వనరులనూ సద్వినియోగం చేసుకోవడం' అనేది శాస్త్రపరంగా ఈ విలువలను పెంపొందిస్తున్నామనడానికి ఒక ఉదాహరణ

1) బౌద్ధిక విలువ 2) సౌందర్య విలువ 3) ఉపయోగిక విలువ 4) వృత్తి విలువ

73. విద్యార్థి గడించిన సామర్థ్యాలను సూచించేవి

1) ఉద్దేశాలు 2) లక్ష్యాలు 3) నైతిక విలువలు 4) స్పష్టీకరణాలు

**74.** 'సాధారణీకరణం' అంటే ఏమిటి?

1) పరస్పర సంబంధంతోపాటు విశాలమైన యోగ్యత కూడా ఉన్న వివరణ

2) సిద్ధాంతాలను సూత్రీకరించడం

3) పరికల్పనలను ప్రతిపాదించడం

4) సమస్యలను విశ్లేషించడం

**75.** ప్రశ్నపత్ర విశ్లేషణ దేనికి తోడ్పడుతుంది?

1) ప్రశ్నలు ప్రమాణతకు, విశ్వసనీయతకు తగినట్లు ఉన్నాయో లేదో బేరీజు వేయడానికి

2) పరీక్ష రాసేవారికి తగిన సూచనలు ఇవ్వడానికి

3) విద్యార్థుల మార్కులను గణన చేయడానికి

4) పరీక్షలను సక్రమంగా నిర్వహించడానికి

**76.** బడితోటను పెంచడం వల్ల ఏం లాభం?

1) ఆటలు ఆడుకోవచ్చు  2) కాయగూరలు, పండ్లను ఉచితంగా పొందవచ్చు

3) విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలను ఇవ్వవచ్చు  4) విద్యార్థులు విశ్రాంతి కోసం తోటలో విహరించవచ్చు

**77.** జిల్లా వైజ్ఞానిక కేంద్రానికి ఛైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

1) పాఠశాల ప్రధానోపాధ్యాయుడు  2) జిల్లా విద్యాశాఖాధికారి

3) శాస్త్రవేత్త  4) జిల్లా కలెక్టరు

**78.** ఎడ్గార్‌డేల్ ప్రతిపాదించిన అనుభవ శంకువులో దృశ్య శ్రవణ సాధనాలు కలిగించే అనుభవాల ఆధారంగా శాబ్దిక చిహ్నాలను ఏ భాగంలో చేర్చారు?

1) మూలభాగం  2) అగ్రభాగం  3) ఆధారభాగం  4) మధ్యభాగం

**79.** ఉపాధ్యాయుడు కల్పించే కృత్యాలకు కిందివాటిలో ఒక లక్షణం సౌకర్యం (facilitate) పొందేలా చేయదు

1) మార్పుచేర్పులకు వీలుగా ఉండకపోవడం  2) ఆలోచనలను రేకెత్తించడం

3) అందరూ పాల్గొనడానికి వీలుగా ఉండటం  4) ఆసక్తిని కలిగించడం

**80.** 'సంసిద్ధతా సిద్ధాంతం', 'అభ్యసన సిద్ధాంతం', 'ఫలిత సిద్ధాంతం' అనే మనోవైజ్ఞాన శాస్త్ర సిద్ధాంతాలపై ఆధారపడిన విజ్ఞాన శాస్త్ర బోధనా పద్ధతి

1) ప్రకల్పన పద్ధతి  2) చారిత్రక పద్ధతి  3) అన్వేషణ పద్ధతి  4) ఉపన్యాస పద్ధతి

**(81 - 100) Educational Psychology Questions**

## PART - F (SOCIAL STUDIES METHADOLOGY)

**111.** మనస్తత్వ శాస్త్రీయానుసారం బాగా ఉపయోగించే ఉపకరణం

1) టెలివిజను  2) రేడియో  3) గ్లోబు  4) ప్రదర్శనాబల్ల

**112.** ఏనాడో జరిగిన వివిధ రకాల ఘటనలు ఈనాడు కనులకు కట్టినట్లుగా ప్రత్యక్షానుభవం పొందడానికి అనువైన పద్ధతి

1) కథన పద్ధతి  2) ప్రకల్పనా పద్ధతి  3) చర్చా పద్ధతి  4) మూలాధార పద్ధతి

**113.** సాంఘిక వనరుల్లో సామాజిక ప్రతినిధి వర్గాల రకానికి ఉదాహరణ

1) పరపతి సంఘాలు  2) సినిమాలు  3) దేవాలయాలు  4) బ్యాంకులు

**114.** ఉత్తమ బోధనాపద్ధతి లక్షణం-

1) పాఠశాల వనరులకు తగింది

2) విద్యార్థులు ఇంటి పనిని ఆసక్తితో చేయడానికి అనువైంది

3) విద్యార్థులు అభ్యసనానికి ప్రోత్సహించేది

4) ఉపాధ్యాయుడు సులభంగా బోధించడానికి తగింది

www.eenadupratibha.net

**115.** విద్యార్థులకు పౌరశిక్షణ ఇవ్వడానికి తరగతి బోధన తర్వాత ఎక్కువగా ఉపయోగకరమైంది ఏది?

1) శాసనసభా కార్యక్రమాల వీక్షణ
2) ఆటస్థలం
3) క్షేత్ర పర్యటన
4) ఇల్లు

**116.** 'విశ్లేషణ చేయగలగడం' అనే స్పష్టీకరణం ఏ లక్ష్యానికి చెందింది?

1) వినియోగం
2) జ్ఞానం
3) నిపుణత
4) అవగాహన

**117.** వార్షిక బడ్జెటులో వివిధ శాఖలకు కేటాయించిన నిధులను తెలియజేయడానికి ఉపయోగించే గ్రాఫులు

1) లైను గ్రాఫులు
2) బార్ గ్రాఫులు
3) ప్లానల్ గ్రాఫులు
4) సర్కిల్ గ్రాఫులు

**118.** అశోకుడి గురించి అన్ని తరగతుల్లో ఆయా తరగతికి సరిపడేంత విషయం క్రమంగా, తరగతివారీగా నిర్వహించడం -

1) ఏకకేంద్రీకృత పద్ధతి
2) అంశాల పద్ధతి
3) సాంఘికీకృత ఉద్గార పద్ధతి
4) యూనిట్ పద్ధతి

**119.** సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాన్ని తెలుసుకోవడానికి ఉపయోగించేది-

1) సోషలైజేషన్
2) సోషియోగ్రామ్
3) సోషియోడ్రామా
4) సోషియోమెట్రి

**120.** చరిత్ర బోధనలో వినియోగించే మ్యాపులు-

1) సమకాలీన పటాలు, చారిత్రక పటాలు
2) సమకాలీన పటాలు
3) సమకాలీన పటాలు, చారిత్రక పటాలు, లైనుమ్యాపులు
4) చారిత్రక పటాలు

**121.** మంచి పాఠ్య పథక ముఖ్య లక్షణం-

1) సహపాఠ్య కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం
2) ఉపాధ్యాయుడు తొందరగా తయారు చేయడానికి అనువుగా ఉండాలి.
3) విద్యార్థుల పూర్వజ్ఞానంతో సంయోగింపబడి ఉండాలి
4) ఏ బోధనా పద్ధతికైనా అనుకూలంగా ఉండాలి

**122.** విద్యార్థుల్లో అంటరానితన నిరోధ వైఖరిని పెంపొందించడానికి అత్యంత అనువైన పాఠం

1) కొండా వెంకటప్పయ్య
2) మహాత్మాగాంధీ
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) బి.ఆర్. అంబేద్కర్

## PART - G (CONTENT ON SOCIAL STUDIES)

**123.** విక్టోరియా జలపాతం ఏ నదిపై ఉంది?

1) నైగర్
2) జాంబెజి
3) లింపో
4) నైలు

**124.** ఆశ్మావరణం అంటే

1) భూమి యొక్క రాతిపొర
2) భూమిని ఆవరించి ఉండే గాలి
3) జీవరాశి నివసించే మొత్తం భాగం
4) భూమిని ఆవరించి ఉండే నీరు

**125.** కిందివాటిలో ఏది రహదారి భద్రతా ప్రతిజ్ఞలోని అంశం కాదు?

1) విలువైన ఆభరణాలు, వస్తువులను ధరించి రహదారులపై నడవను.
2) వికలాంగులను రోడ్డు దాటించడంలో సహాయపడతాను.
3) రవాణాశాఖ నిర్దేశించిన వాహనాల్లోనే ప్రయాణిస్తాను.
4) రహదారులపై అపరిచితులైన వ్యక్తులతో మాట్లాడను.

**126.** ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఉన్న నగరం-

1) రోమ్
2) జెనీవా
3) ప్యారిస్
4) న్యూయార్క్

**127.** ఆంధ్ర శివాజీ అని ఎవరికి పేరు?

1) కొండా వేంకటప్పయ్య
2) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
3) గాడిచర్ల హరిసర్వోత్తమరావు
4) పర్వతనేని వీరయ్య చౌదరి

**128.** 'వివేకవర్ధిని' అనే పత్రిక ప్రారంభించినదెవరు?

1) రఘుపతి వేంకటరత్నం నాయుడు
2) రాజా రామ్మోహన్‌రాయ్
3) బాలగంగాధర్ తిలక్
4) కందుకూరి వీరేశలింగం

**129.** భూమి సూర్యుడి చుట్టూ తిరగడానికి పట్టే సమయం

1) 365 రోజుల 40 నిమిషాల 30 సెకన్లు
2) 365 రోజుల 56 నిమిషాల 4 సెకన్లు
3) 365 రోజులు 6 గంటల 10 సెకన్లు
4) 366 రోజులు

**130.** విశ్వం అంటే

1) నక్షత్రాలు
2) ప్రపంచం
3) సౌరకుటుంబాలు, ఇతర నక్షత్రాలు
4) భూమి

**131.** పౌరుడి విధి కానిది

1) మద్యపాన నిషేధాన్ని అమలుపరచడం
2) దేశ సంపదను కాపాడటం
3) పన్నులు సకాలంలో చెల్లించడం
4) శాసనాలను గౌరవించడం

**132.** తమిళ రామాయణాన్ని ఎవరు రాశారు?

1) తులసీదాస్ 2) బసవేశ్వరుడు 3) కంబన్ 4) కృతివాసుడు

**133.** బంగారం ఏ శిల నుంచి లభిస్తుంది?

1) జేడ్‌ను 2) నల్లసేనపు శిల 3) బాక్సైట్ 4) క్వార్ట్జ్ శిల

**134.** కొడైకెనాల్ ఎక్కడ ఉంది?

1) హిమాలయ వరుసలో
2) తూర్పు కనుమల్లో
3) సాత్పూరా పర్వత ప్రాంతంలో
4) పడమర కనుమల్లో

**135.** ఆంధ్రప్రదేశ్‌లో అడవుల అభివృద్ధి సంస్థను ఎప్పుడు స్థాపించారు?

1) 1956 2) 1964 3) 1976 4) 1974

**136.** ఆర్థిక వ్యవస్థలో తృతీయ రంగానికి సంబంధించింది-

1) పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి రంగం
2) సేవారంగం
3) విద్యారంగం
4) వ్యవసాయరంగం

**137.** జిల్లా జడ్జిని ఎవరు నియమిస్తారు?

1) గవర్నరు
2) రాష్ట్రప్రభుత్వం
3) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాతో గవర్నరు
4) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**138.** ఏకకేంద్ర రాజ్యం లక్షణం-

1) అవశిష్టాధికారాలు కేంద్రానికి ఇవ్వడం
2) అధికారాలు ఒక వ్యక్తిలో కేంద్రీకృతమై ఉండే రాజ్యం
3) ఒకే పౌరసత్వం ప్రజలకు ఇవ్వడం, రాష్ట్రాలపై కేంద్రానికి ఉన్నతాధికారాలను దత్తం చేయడం
4) అధికారాలు రాజధాని నగరం నుంచి మాత్రమే నిర్వహించడం

**139.** 'గంగైకొండ' అనే బిరుదు పొందిన రాజు ఎవరు?

1) రాజేంద్రుడు
2) విజయాలుడు
3) కులోత్తుంగుడు
4) రాజరాజనరేంద్రుడు

**140.** శివాజీకి ఛత్రపతిగా పట్టాభిషేకం జరిగిన ప్రదేశం-

1) తంజావూరు 2) బళ్లారి 3) పురందర్ 4) రాయగఢ్

**141.** ప్రపంచంలో పొడవైన పర్వతశ్రేణి

1) యూరాల్ పర్వతాలు 2) ఆండీస్ పర్వత శ్రేణులు
3) హిమాలయా పర్వతాలు 4) రాకీ పర్వతాలు

**142.** పక్క చిత్రం దేనికి సంబంధించింది?



1) సముద్ర పవనం
2) జలచక్రం
3) పవనాలు వీచే దిశ
4) భూపవనం

**143.** కిందివాటిలో ఏది పురపాలక సంఘం విధి కాదు?

1) విద్యుచ్ఛక్తి 2) ప్రజారోగ్యం 3) లైబ్రరీలు 4) విద్య

**144.** గ్రామ పంచాయతీల ఆర్థిక వనరు కానిది

1) వృత్తి పన్ను 2) ఇంటి పన్ను 3) వినోదం పన్ను 4) వాహనాలపై పన్ను

**145.** సింధూ నాగరికత కాలంలో సింధు ప్రజలు వాడిన లిపి

1) బొమ్మల లిపి 2) బ్రాహ్మీ లిపి 3) దేవనాగరి లిపి 4) పాళీ లిపి

**146.** కిందివాటిలో వేటిని వాఙ్మయాధారాలు అంటారు?

1) ప్రాచీన కాలం నాటి నాణేలు 2) శిథిలమైపోగా మిగిలిన వస్తువులు
3) గ్రంథం రూపంలో ఉండే ఆధారాలు 4) శిలా శాసనాలు

## PART - H (CONTENT ON MATHEMATICS)

**147.** ఒక త్రిభుజంలోని రెండు కోణాలు పూరకాలైతే ఆ త్రిభుజాన్ని ఏమంటారు?

1) గురుకోణ త్రిభుజం 2) లంబకోణ త్రిభుజం
3) సమబాహు త్రిభుజం 4) లఘుకోణ త్రిభుజం

**148.** ఒక సాధారణ సంవృతపటం ఏర్పడటానికి కనీస రేఖా ఖండాల సంఖ్య

1) 4 2) 2 3) 5 4) 3

**149.** ఒక తిర్యగ్రేఖ రెండు సమాంతర రేఖలను ఖండించినప్పుడు ఈ తిర్యగ్రేఖకు ఒకేవైపున ఉన్న రెండు అంతర కోణాల మొత్తం

1) $180°$ 2) $0°$ 3) $360°$ 4) $90°$

**150.** కోణం అనేది ఒకే తొలి బిందువు ఉండి, కింది సమ్మేళనంతో ఏర్పడుతుంది.

1) రెండు అర్ధరేఖలు 2) రెండు రేఖలు
3) రెండు రేఖా ఖండాలు 4) రెండు కిరణాలు

**151.** ఏవైనా రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలున్నాయి అనే ధర్మం

1) సాంద్రత ధర్మం 2) సంవృత ధర్మం 3) స్థిత్యంతర ధర్మం 4) సహచర ధర్మం

**152.** దశాంశ మానంలో $1101_{(2)}$కు సమానమయ్యే సంఖ్య

1) సంయుక్త సంఖ్య 2) ప్రధాన సంఖ్య 3) కరణీయ సంఖ్య 4) సరి సంఖ్య

**153.** $2\frac{1}{5}$, $3\frac{1}{3}$ ల మొత్తాన్ని $8\frac{4}{6}$ నుంచి తీసివేయగా

1) $3\frac{1}{15}$ 2) $7\frac{8}{15}$ 3) $3\frac{2}{15}$ 4) $9\frac{12}{15}$

**154.** 32 లో 0.25% విలువ

1) 0.0064 2) 0.64 3) 6.4 4) 0.064

**155.** క్రమ భిన్నం విలువ ఎల్లప్పుడు .....

1) ఒకటికి సమానం 2) ఒకటి కంటే తక్కువ 3) సున్నాకు సమానం 4) ఒకటి కంటే ఎక్కువ

**156.** 45617 అనే సంఖ్యను 11తో భాగించాలంటే వర్తించే నియమం

1) సరిస్థానాల్లోని అంకెల మొత్తం బేసి స్థానాల్లోని అంకెల మొత్తానికి సమానం

2) ఒకట్ల స్థానంలోని అంకె బేసి సంఖ్య

3) సరి, బేసి స్థానాల్లోని అంకెలోని మొత్తం తేడా 11 గుణిజం

4) సంఖ్యలోని అంకెల మొత్తం 23. ఇది ప్రధాన సంఖ్య

**157.** 5<u>2</u>34614 అనే సంఖ్యలో గీత గీసిన అంకెస్థాన విలువ

1) ఇరవై లక్షలు 2) రెండు లక్షలు 3) ఇరవై వేలు 4) రెండు కోట్లు

**158.** ఒక రైలు 3 గంటల్లో 94 కి.మీ. దూరాన్ని తర్వాత 2 గంటల్లో 76 కి.మీ. దూరం వెళితే ఆ రైలు వేగం కి.మీ.లలో

1) 34 కి.మీ. 2) 18 కి.మీ. 3) 48 కి.మీ. 4) 24 కి.మీ.

**159.** లంబకేంద్రం కింది ఖండన రేఖల మిళిత బిందువు

1) త్రిభుజంలోని ఉన్నతులు 2) త్రిభుజ కోణ సమద్విఖండన రేఖలు

3) భుజాల సమద్విఖండన రేఖలు 4) త్రిభుజ మధ్యగత రేఖలు

**160.** ఒక చతుర్భుజాన్ని నిర్మించడానికి కనీస స్వతంత్ర కొలతల సంఖ్య

1) 4 2) 2 3) 5 4) 3

**161.** a, b, cలు వాస్తవ సంఖ్యలై $a < b$, $b < c$ అయితే $a < c$ అవుతుంది అనే ధర్మం

1) సౌష్ఠవ ధర్మం 2) పరావర్తన ధర్మం 3) సహచర ధర్మం 4) సంక్రమణ ధర్మం

**162.** $0.\overline{7}$ను అకరణీయ సంఖ్యగా మారిస్తే దాని విలువ

1) $\frac{7}{9}$ 2) $\frac{7}{10}$ 3) $\frac{3}{10}$ 4) $\frac{10}{7}$

**163.** $16P^2 - (-K + 6)P + 49$ అనే సమాసం ఒక సంపూర్ణ వర్గమైతే 'K' విలువ

1) +50 2) 25 3) −50 4) 62

**164.** $a + \frac{1}{a} = 9$ అయితే $a^4 + \frac{1}{a^4}$ విలువ

1) 6241 2) 6561 3) 81 4) 6239

**165.** $(4x)^3 = 4^{3^3}$ అయితే x విలువ

1) $4^6$ 2) $4^8$ 3) $4^2$ 4) $4^9$

**166.** $3^x = 270$ అయితే $3^{x-3}$ విలువ

1) 10 2) 5 3) 6 4) 3

**167.** $\frac{1}{7}x - \frac{2}{7}$ అనే బహుపది శూన్య విలువ

1) 2 2) 0 3) $\frac{2}{7}$ 4) 1

**168.** '−x' అనే ఏకపది గుణకం-

1) 0 2) 1 3) 2 4) −1

**169.** 5 గంటలప్పుడు గడియారం రెండు ముళ్లు ఏర్పరిచే కోణం

1) 120° 2) 60° 3) 150° 4) 90°

**170.** సంవత్సరానికి నూటికి రూ.15ల వడ్డీ చొప్పున 200 రూపాయలకు 3 సంవత్సరాలకు మొత్తం రూపాయలు

1) 215 2) 90 3) 290 4) 45

## ANSWERS

1-2; 2-1; 3-1; 4-3; 5-4; 6-1; 7-4; 8-1; 9-2; 10-2; 11-4; 12-1; 13-4; 14-4; 15-3; 16-1; 17-1; 18-3; 19-1; 20-3; 21-2; 22-4; 23-2; 24-4; 25-2; 26-1; 27-4; 28-1; 29-2; 30-4; 31-4; 32-4; 33-2; 34-3; 35-2; 36-4; 37-3; 38-2; 39-4; 40-1; 41-2; 42-4; 43-1; 44-3; 45-3; 46-1; 47-4; 48-2; 49-2; 50-4; 51-3; 52-1; 53-2; 54-1; 55-3; 56-2; 57-2; 58-4; 59-1; 60-3; 61-3; 62-1; 63-2; 64-1; 65-3; 66-4; 67-2; 68-4; 69-3; 70-1; 71-3; 72-3; 73-4; 74-1; 75-1; 76-3; 77-4; 78-2; 79-1; 80-1;

**81 - 110 Nill**

111-1; 112-4; 113-4; 114-3; 115-2; 116-1; 117-4; 118-1; 119-2; 120-1 (or) 3; 121-3; 122-4; 123-2; 124-1; 125-3; 126-1; 127-4; 128-4; 129-2; 130-3; 131-1; 132-3; 133-4; 134-4; 135-4; 136-2; 137-3; 138-3; 139-1; 140-4; 141-2; 142-1; 143-3; 144-1; 145-1; 146-3; 147-2; 148-4; 149-1; 150-4; 151-1; 152-2; 153-3; 154-4; 155-2; 156-3; 157-2; 158-1; 159-1; 160-3; 161-4; 162-1; 163-3; 164-4; 165-2; 166-1; 167-1; 168-4; 169-3; 170-3.

www.eenadupratibha.net
www.eenadupratibha.net